శ్రీరాఘవేంద్ర

# అగ్ని సంగీతం

హాస్యబ్రహ్మ,
విశ్వవిఖ్యాత హాస్యరస సార్వభౌమ
**డా॥ శంకరనారాయణ**



మద్గురువర్యులు, విద్యావిశారద

# శ్రీ కన్నెకంటి రాజమల్లాచారిగారికి

# కృతి బహూకృతి



అతడు గదా నా జీవిత
నాటకాన దర్శకుండు
అతడు గదా నాదు కావ్య
జీవిత నిర్దేశకుండు
అతడు నాదు ఎదలోపలి
ధ్వాంతానికి కవిసోముడు
అతడు స్వాదు మధురమైన
కావ్య మల్లగల లలితుడు
అతడు మృదుల సంగీతం
పాడగలిగినట్టివాడు
కోమల పదములు గూర్చిన
అభినవ జయదేవుడతడు
అతడు రాజమల్లాఖ్యుడు
నా ప్రతిభా శిల్పమ్మును
తీర్చినట్టి కావ్యశిల్పి
సింగారపు గుండెలున్న

# అగ్ని సంగీతం

అగ్నిలోని సంగీతం
ఉద్విగ్నత పాడినపుడు
గంగానదిలోని జలము
పొంగి పొంగి పారినపుడు
        అభ్యుదయపు వీణ మీటి
        అరుణారుణ రాగమ్ముల
        శ్రుతిరంజన విధానమున
        ధృతి మీరగ పలికినపుడు
ప్రగతి వాద వేదమ్మును
జగతి యంత నేర్చినపుడు,
మనసులోన మధురోహలు
ప్రణయ నాట్య మాడినపుడు
        ధ్వని విలాస కావ్యమ్ములు
        జనఘోషను మొదలెడితే
        రవిగాంచని మధుభాండం
        కవి కలాన అందిస్తే
కళలన్నియు జనం కొఱకు
మాలగట్టి కృషి చేస్తే
సస్యశ్యామల దేశం
అస్పృశ్యత తొలగిస్తే

# నవోదయం

బలవంతుల గుండెల్లో
బడబాగ్నులు రగిలిస్తూ
నర్తించే నిటలాక్షికి
కోరికలే కొరడాలై
ఈ విశ్వం అశ్వం అయితే
డమరుకాన్ని వాయిస్తూ
అమరజ్యోతి వెలిగిస్తూ
నా గుండెల గుబురుల్లో
విడివడని అనుబంధంతో
సరళ తరళ మనోజ్ఞంగా
స్పందించెను మధురవాణి
అందించెను మృదులవీణ
సామ్యవాద మణి మకుటం
ధరియించిన కాలనాగు
ఈ నిశిలో కవ్వించే శశి
మస్తకంపు పుస్తకాన్ని
తిరగేసిన అనుభవాన్ని
విపులంగా చెబుతున్నది
రాణివాసపు మెహర్బానీ
విజయేందిర అందెల ధ్వని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Agni+Sangeetam**

* * *